సెమిస్టర్ పరీక్షలను వాయిదా వేయాలి

డిచ్‌పల్లి, జూలై 9: టీయూలో ఈ నెల 15 నుంచి నిర్వహించనున్న సెమిస్టర్ పరీక్షలను వాయిదా వేయాలని యూనివర్సిటీ గిరిజన శక్తి అధ్యక్షుడు శ్రీనురాథోడ్ కోరారు. ఈ నెల 18 నుంచి ఆగస్టు 5 వరకు డీఎస్సీ పరీక్షలు ఉన్నాయని తెలిపారు.వర్సిటీలో చాలా మంది నిరుద్యోగ అభ్యర్థులు డీఎస్సీ కోసం సిద్ధమవుతున్నారని, వారి భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని సెమిస్టర్ పరీక్షలను వాయిదా వేయాలని కోరుతూ టీయూ ఎన్ఎస్‌యూఐ, గిరిజన శక్తి ఆధ్వర్యంలో రిజిస్ట్రార్‌కు వినతిపత్రం అందజేశారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో ఎన్ఎస్‌యూఐ అధ్యక్షుడు శ్రీశైలం, విద్యార్థులు మహేశ్, హరిత, సౌందర్య, రమ్య ఉన్నారు.

మహిళలు ఆర్థికాభివృద్ధి సాధించాలి

డిచ్‌పల్లి, జూలై 9 : మహిళలు ఆర్థికాభివృద్ధి సాధించాలని డీపీఎం సాయిలు అన్నారు. ఇంట్లో ఉండి వ్యాపారం చేసుకుని అభివృద్ధి చెందాలని సూచించారు. మండల కేంద్రంలో డీఆర్డీఏ, ఎస్‌బీఐ గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ ఆధ్వర్యంలో వ్యాపార అభివృద్ధి- మెళకువలు, శిక్షణ కార్యక్రమాన్ని మంగళవారం ప్రారంభించారు. శిక్షణలో పలు అంశాలపై అవగాహన కల్పిస్తారని డీపీఎం తెలిపారు. డైరెక్టర్ సుంకం శ్రీనివాస్, సిబ్బంది భాగ్యలక్ష్మి, రామకృష్ణ, నవీన్, రంజిత్ పాల్గొన్నారు.

విద్యార్థులకు దుస్తుల పంపిణీ

ధర్పల్లి, జూలై 9 : మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో విద్యార్థులకు మంగళవారం దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా హెచ్ఎం రాజేందర్‌సాహెబ్, పీటీఏ కమిటీ సభ్యుడు చెలిమెల శ్రీనివాస్ మాట్లాడుతూ.. ప్రభుత్వం విద్యార్థులకు ఉచితంగా దుస్తులు, పుస్తకాలను అందజేస్తోందని తెలిపారు. విద్యార్థులు బాగా చదువుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాధిక, కవిత, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

బర్కత్‌పురలో పుస్తకాల పంపిణీ

పుస్తకాలను పంపిణీ చేస్తున్న హెచ్ఎం

ఖిల్లీవాడి, జూలై 9: జిల్లా కేంద్రంలోని బర్కత్‌పుర ప్రభుత్వ పాఠశాలలో ఉదయ్ సుందర్ సేవాదళ్ చారిటీ ఆధ్వర్యంలో విద్యార్థులకు నోటుపుస్తకాలు, పెన్సిళ్లు, పెన్నులను మంగళవారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో డాక్టర్ రమేశ్, శారద, హెచ్ఎం కృపాల్ సింగ్, సిబ్బంది పాల్గొన్నారు.

నిధులు మంజూరు చేయాలని వినతి

సారంగాపూర్, జూలై 9 : పంచాయతీలకు ప్రభుత్వం నిధులు కేటాయించకపోవడంతో గ్రామాల్లో ఎటువంటి పనులు చేయించలేని పరిస్థితి ఏర్పడుతుందని రూరల్ మండలంలోని పంచాయతీ కార్యదర్శులు ఆవేదన వ్యక్తంచేశారు. ఈ మేరకు ప్రభుత్వం వెంటనే నిధులు మంజూరు చేయాలని కోరుతూ మంగళవారం ఎంపీడీవో మధురిమకు వినతిపత్రం అందజేశారు.

ఆపరేషన్ ముస్కాన్‌లో అనాథ గుర్తింపు

వినాయక్‌నగర్, జూలై 9: ఆపరేషన్ ముస్కాన్‌లో భాగంగా నిజామాబాద్ రైల్వే పోలీసులు ఓ బాలుడి గుర్తించి చైల్డ్ వెల్ఫేర్ అధికారులకు అప్పగించినట్లు రైల్వే ఎస్సై సాయిరెడ్డి వెల్లడించారు. రైల్వే స్టేషన్ ప్లాట్‌ఫాంపై మంగళవారం తనిఖీలు చేపట్టగా.. 14 ఏండ్లు బాలుడు అనుమానాస్పదంగా కనిపించాడని తెలిపారు. సదరు బాలుడి పేరు నరేశ్ అని, బోధన్ మండలం పెంటకుర్దు గ్రామం కాగా.. చిన్న తనంలోనే తల్లిదండ్రులు చనిపోయారని పేర్కొన్నారు. బాలుడిని నిజామాబాద్ చైల్డ్ వెల్ఫేర్ అధికారులకు అప్పగించినట్లు ఎస్సై తెలిపారు.

నిందితుడి ఆచూకీ కనుగొన్న డాగ్ స్క్వాడ్?

నవీపేట, జూలై 9: మండల కేంద్రంలోని సుభాష్‌నగర్‌లో తాళం వేసిన ఓ ఇంట్లో చోరీకి పాల్పడిన నిందితుడి ఆచూకీని డాగ్‌స్క్వాడ్ ఆధారంగా పట్టుకున్నట్లు సమాచారం. సుభాష్‌నగర్‌కు చెందిన షేక్ మీర్ ఈనెల 6 తన ఇంటికి తాళం వేసి నందిపేటలోని బంధువుల ఇంటికి వెళ్లాడు. ఇదే అదునుగా భావించిన ఎదురింటి వ్యక్తి చోరీకి పాల్పడ్డాడు. మీర్ ఇంటి తాళం పగులగొట్టి బీరువాలోని రూ. 4 లక్షల నగదును ఎత్తుకెళ్లాడు. సోమవారం షేక్‌మీర్ తన ఇంటికి వచ్చి చూడగా చోరీ జరిగినట్లు గుర్తించి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. అదే రోజు ఎస్సై యాదగిరి గౌడ్ డాగ్‌స్క్వాడ్, వేలి ముద్రల నిపుణులను రంగంలోకి దించారు. భయాందోళనకు గురైన నిందితుడు తనకు విరేచనాలు అవుతున్నాయని స్థానిక దవాఖానలో చేరాడు. అనంతరం నిజామాబాద్ దవాఖానకు చికిత్స నిమిత్తం వెళ్లినట్లు నాటకం ఆడాడు. అనుమానం వచ్చిన స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. దీంతో 'నీకోసం డాగ్ స్క్వాడ్ వచ్చింది' అని నిందితుడికి పోలీసులు సమాచారం అందించారు. తనను డాగ్‌స్క్వాడ్ పట్టుకుంటుందనే భయంతో తానే చోరీ చేసినట్లు పోలీసుల ముందు ఒప్పుకున్నట్లు సమాచారం. నిందితుడిని అదుపులోకి తీసుకున్న పోలీసులు నగదు స్వాధీనం చేసుకున్నట్లు తెలిసింది.

స్వర్ణకార సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శిగా సుధాకర్ చారి

శక్కర్‌నగర్, జూలై 9: స్వర్ణకార సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శిగా బోధన్‌కు చెందిన మారోజు సుధాకర్ చారిని నియమించారు. నియామక పత్రాన్ని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చేపూరి వెంకటేశం మంగళవారం బోధన్‌లో అందజేశారు. కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు మంచోళ్ల రాజమౌళి, సలహాదారులు ఎల్. బ్రహ్మం, నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు తంగళ్లపల్లి శ్రీనివాస చారి, జిల్లా కోశాధికారి అశోక్‌చారి, బోధన్ విశ్వ బ్రహ్మణ సంఘం అధ్యక్షుడు కన్నోజ్‌వార్ ప్రభాకర్, బోధన్ స్వర్ణకార సంఘం అధ్యక్షుడు జనార్దన చారి, కార్యదర్శి నాగరాజు పాల్గొన్నారు.

ఘనంగా శీతల్ పండుగ

చీమన్‌పల్లిలో పండుగలో పాల్గొన్న గిరిజనులు

పందిమడుగులో పూజలు నిర్వహిస్తున్న గిరిజనులు

ధర్పల్లి/ సిరికొండ, జూలై 9 : ధర్పల్లి, సిరికొండ మండలాల్లోని అన్ని తండాల్లో గిరిజనులు మంగళవారం శీతల్ పండుగను ఘనంగా జరుపుకొన్నారు. ప్రతి సంవత్సరం ఆషాఢమాసంలో ఈ పండుగను అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకొంటారు. వారి ఆరాధ్య దైవం వనదేవతల వద్దకు వెళ్లి సాంప్రదాయబద్ధంగా పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండాలని, అందరినీ చల్లంగా చూడాలంటూ వనదేవతలను వేడుకున్నారు. అనంతరం ఇండ్లకు వెళ్లి విందులు, వినోదాలతో కుటుంబ సభ్యులు, బంధువులతో కలిసి ఆనందంగా గడిపారు. ధర్పల్లి మండలంలోని ఇందిరానగర్, మోదీన్‌సాబ్, మద్దుల్ తండా, కార్నల్ తండా, గుడితండా, డీబీ తండా, ఎస్ బీతండా తదితర అన్ని తండాల్లో పండుగను ఘనంగా జరుపుకొన్నారు.

వేర్వేరు కారణాలతో ముగ్గురి ఆత్మహత్య

రుద్రూర్, జూలై 9: మండలంలో వేర్వేరు కారణాలతో ముగ్గురు ఆత్మహత్యకు పాల్పడినట్లు ఎస్సై అప్పారావు తెలిపారు. రాయకూర్ గ్రామానికి చెందిన కాంతపు పోశెట్టి (60) గుండె సంబంధిత సమస్య, కాళ్లవాపులతో నడవలేక బాధపడుతున్నాడు. జీవితంపై విరక్తి చెంది పురుగుల మందు తాగాడు. గమనించిన కుమారుడు శంకర్ వెంటనే బోధన్ ప్రభుత్వ దవాఖానకు అక్కడి నుంచి జిల్లా దవాఖానకు తరలించారు. చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందినట్లు ఎస్సై తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

చిక్కడ్‌పల్లిలో..

చిక్కడ్‌పల్లికి చెందిన ఎర్రొళ్ల రేణుకా(48) నరాల బలహీనత, తలనొప్పితో బాధపడుతున్నది. బాధ భరించలేక మంగళవారం ఇంట్లో ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడినట్లు ఎస్సై తెలిపారు. మృతురాలి భర్త శంకర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నట్లు పేర్కొన్నారు.

రుద్రూర్‌లో..

రుద్రూర్‌లో జై భవాని స్వీట్ హోమ్‌లో కైలాష్‌రామ్(18) పనిచేస్తూ సహచరులతో కలిసి ఒక గదిలో ఉంటున్నారు. సోమవారం రాత్రి స్వీట్ హోమ్‌కు వెళ్లాడు. మంగళవారం ఉదయం స్వీట్ హోం తెరిచి చూడగా కైలాష్ ఉరేసుకొని కనిపించడంతో సహచరులు వెంటనే పోలీసులకు సమాచారం అందజేశారు. సంఘటన స్థలానికి ఎస్సై అప్పారావు చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం బోధన్ ప్రభుత్వ దవాఖానకు తరలించారు. ఆత్మహత్యకు కారణాలు తెలియరాలేదు.

టీయూలో జాబ్ మేళా.. 8 మంది విద్యార్థుల ఎంపిక

డిచ్‌పల్లి, జూలై 9 :తెలంగాణ యూనివర్సిటీలో టీయూ, తెలంగాణ అకాడమీ ఆఫ్ స్కిల్ అండ్ నాలెడ్జ్ సంస్థ సంయుక్తంగా డీఎస్ టెక్నాలజీస్ కంపెనీ ఆధ్వర్యంలో మంగళవారం జాబ్‌మేళా నిర్వహించారు. డీఎస్ టెక్నాలజీస్ ప్రతినిధులు 58 మంది పీజీ ఫైనలియర్ విద్యార్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించగా ఎనిమిది మంది వివిధ ఉద్యోగాలకు ఎంపికయ్యారు. రాబోయే రోజుల్లో మరిన్ని కంపెనీలు వర్సిటీకి రానున్నాయని, విద్యార్థులు సిద్ధం కావాలని ప్లేస్‌మెంట్ సెల్ డైరెక్టర్ నాగరాజు సూచించారు. ఎంపికైన విద్యార్థులను రిజిస్ట్రార్, ఆచార్య యాదగిరి, ప్రిన్సిపాల్ ఆరతి, ప్లేస్‌మెంట్ సెల్ డైరెక్టర్ డాక్టర్ పాత నాగరాజు అభినందించారు.కార్యక్రమంలో రాజేశ్, మేనేజర్ సత్యనారాయణ, అసిస్టెంట్ మేనేజర్ వర్షిణి, హెచ్ఆర్ టీం లీడ్ ఆచార్య రాంబాబు గోపిశెట్టి, డాక్టర్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

బోధన్‌లోని అదనపు జిల్లా కోర్టు ఏజీపీగా గౌసుద్దీన్

మహ్మద్ గౌసుద్దీన్, తాత్కాలిక ఏజీపీ

బోధన్, జూలై 9: పట్టణంలోని ఐదో అదనపు జిల్లా సెషన్స్ జడ్జి కోర్టు తాత్కాలిక అసిస్టెంట్ గవర్నర్ ప్లీడర్ (ఏజీపీ)గా బోధన్ మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్, సీనియర్ న్యాయవాది మహ్మద్ గౌసుద్దీన్ నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం న్యాయవ్యవహారాలశాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి ఉత్తర్వులు జారీచేశారు. రాష్ట్రంలో ప్రభుత్వం మారిన తర్వాత అప్పటివరకు ఈ కోర్టు ఏపీగా కొనసాగిన మహ్మద్ ఆబిద్ అలీని ఆ పదవి నుంచి ఉపసంహరించారు. దీంతో తాత్కాలికంగా కొత్త ఏజీపీ కోసం జిల్లా కోర్టు న్యాయమూర్తి మహ్మద్ గౌసుద్దీన్ పేరును పంపించగా, రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించింది. గౌసుద్దీన్ బోధన్ మున్సిపల్ చైర్‌పర్సన్‌గా 2005 నుంచి 2010 వరకు వ్యవహరించారు.

సీజనల్ వ్యాధులపై అవగాహన

ఇందల్వాయి, జూలై 9 : ఇందల్వాయి మండలం గౌరారం ఉపకేంద్రం పరిధిలోని డొన్కల్ తండాలో వైద్యాధికారి డాక్టర్ సందీప్ ఆధ్వర్యంలో సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించారు. మంగళవారం ఇంటింటికీ తిరిగి ప్రజల క్షేమ సమాచారాలను తెలుసుకుని వైద్య పరీక్షలు నిర్వహించారు. జ్వరంతో బాధపడుతున్న వారికి రక్త పరీక్షలు చేశారు. దోమలతో వచ్చే మలేరియా చికున్‌గున్యా, డెంగ్యూ, పైలేరియా వ్యాధులపై అవగాహన కల్పించారు. గ్రామంలో తాగునీటిని పరిశీలించారు. నీటి ట్యాంకును ఎప్పటికప్పుడు శుభ్రం చేయించాలని గ్రామ కార్యదర్శికి సూచించారు. ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందజేసి ఓఆర్ఎస్ ద్రావణాన్ని తయారుచేసుకునే విధానాన్ని మండల ఆరోగ్య విస్తరణ అధికారి శంకర్ వివరించారు. కార్యక్రమంలో ఆరోగ్య కార్యకర్త లక్ష్మి, మహాలక్ష్మి, ఎంఎల్‌హెచ్ పీలు కీర్తన, దీపిక, వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

శిశు మరణాలు తగించడమే లక్ష్యం

కోటగిరి, జూలై 9: శిశు మరణాలు తగ్గించడమే ఐడీసీఎఫ్ (ఇంటెన్సిఫైడ్ డయోరియా కంట్రోల్ ఫోర్ట్ నైట్)ల క్ష్యమని ఆరోగ్య విస్తరణ అధికారి గోవర్ధన్ అన్నారు. మంగళవారం ఆయన మండల కేంద్రంలోని వినాయక్‌నగర్ కాలనీలో వైద్య సిబ్బందితో కలిసి పర్యటించారు. ఇంటింటికి వెళ్లి ఐదేండ్లలోపు పిల్లలను గుర్తించారు. డయేరియా పై అవగాహన కల్పించారు. ఆగస్టు 31 వరకు గ్రామాల్లో క్షేత్రస్థాయిలో తిరిగి అవగాహన కల్పిస్తామని తెలిపారు. మండలంలో ఐదేండ్లలోపు పిల్లలు 4227 మంది ఉన్నారని, ఇప్పటి వరకు 527 మంది పిల్లల ఇండ్ల వద్దకు వెళ్లి అవగాహన కల్పించినట్లు తెలిపారు. ఏఎన్ఎం శ్రీదేవి, ఆశ కార్యకర్త గంగామణి పాల్గొన్నారు.

మొక్కలు నాటిన ఉద్యోగులు

కమ్మర్‌పల్లిలో ఐకేపీ కార్యాలయం ఆవరణలో మొక్కను నాటుతున్న సెర్ప్ ఉద్యోగులు

ఏర్గట్లలో మొక్కలు నాటుతున్న అధికారులు

మోర్తాడ్, జూలై9: రాష్ట్ర గ్రామీణాభివృద్ధి, పంచాయతీరాజ్, శ్రీశిశుసంక్షేమ శాఖల మంత్రి దనసరి సీతక్క పుట్టినరోజును పురస్కరించుకుని కమ్మర్‌పల్లి సెర్ప్ కార్యాలయ ఆవరణలో ఉద్యోగులు మొక్కను నాటారు. సెర్ప్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కుంట గంగాధర్ మాట్లాడుతూ.. మంత్రి సీతక్క నేతృత్వంలో మహిళలకు బీమా సౌకర్యం, మహిళాశక్తి క్యాంటీన్, మహిళా సంఘాలకు మీసేవా కేంద్రాలు వంటి వినూత్న కార్యక్రమాలు చేపట్టినట్లు చెప్పారు. కార్యక్రమంలో సిబ్బంది రవికుమార్, శ్రీనివాస్, నవీన్, అలేఖ్య, అనసూయ, సత్తెమ్మ తదితరులు పాల్గొన్నారు.

మొక్కలు నాటితేనే వర్షాలు..

ఏర్గట్ల, జూలై 9: వన మహోత్సవంలో భాగంగా మండల కేంద్రంలో ఎంపీడీవో వెంకటేశ్వర్లు మండల అధికారులతో కలిసి మంగళవారం మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ.. ప్రతి గ్రామంలో నర్సరీ ఉందని, ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని సూచించారు. మొక్కలు నాటితేనే వర్షాలు బాగా కురుస్తాయని ఆయన అన్నారు. కార్యక్రమంలో ఏపీఎం శ్యామ్, ఏపీవో వెంకటేశ్, ఎంపీవో శివచరణ్, పంచాయతీ కార్యదర్శి జాకీర్, ఫీల్డ్‌అసిస్టెంట్ రాజన్న తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి

ఆర్మూర్‌టౌన్, జూలై9: మండలంలోని అన్ని గ్రామాల్లో ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని, మొక్కలు నాటే లక్ష్యాన్ని గ్రామ పంచాయతీ కార్యదర్శులు పూర్తి చేయాలని ఎంపీడీవో సాయిరాం అన్నారు. పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఆయన మంగళవారం విలేకరులతో మాట్లాడారు. మొక్కలు అవసరం ఉన్న వారు గ్రామ కార్యదర్శులను సంప్రదించాలని సూచించారు. ప్రతి గ్రామంలో 3700 మొక్కలు నాటాలని లక్ష్యం నిర్దేశించినట్లు పేర్కొన్నారు.

వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలి

అధికారులతో మాట్లాడుతున్న డీపీవో శివకృష్ణ

భీమ్‌గల్, జూలై 9: మండలంలోని జాగిర్యాల్‌లో కొనసాగుతున్న పారిశుద్ధ్య పనులను డీపీవో శివకృష్ణ మంగళవారం పరిశీలించారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. మురికి కాలువలను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని, బ్లీచింగ్ పౌడర్ చల్లాలని ఆదేశించారు. గ్రామంలో డంపింగ్ షెడ్డును పరిశీలించారు. వనమహోత్సవంలో భాగంగా మొక్కలు నాటే పనులు ప్రారంభించాలని పంచాయతీ కార్యదర్శిని ఆదేశించారు. ఆయన వెంట ఎంపీడీవో సంతోష్‌కుమార్, ఎంపీవో గంగా మోహన్, పంచాయతీ కార్యదర్శి అర్చన, కార్యదర్శులు, ఉపాధిహామీ సిబ్బంది ఉన్నారు.

హోంగార్డుకు విద్యార్థుల సాయం

ఆర్మూర్‌టౌన్, జూలై9: పట్టణంలోని మామిడిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు మంగళవారం ఆర్థిక సహాయం చేసి ఆదర్శంగా నిలిచారు. వేల్పూర్ పోలీస్ స్టేషన్‌లో హోంగార్డుగా విధులు నిర్వహిస్తున్న ముత్తెన్న బీపీ పెరిగి మెదడులో నరాలు చిట్లడంతో జిల్లా కేంద్రంలోని ఓ ప్రవేట్ దవాఖానలో చికిత్స పొందుతున్నాడు. బంధువుల ద్వారా విషయం తెలుసుకున్న ఇద్దరు విద్యార్థులు ఎస్.మనిదీప్, శరణ్య తమవంతు సాయంగా వెయ్యి రూపాయల సహాయం అందించారు. ప్రధానోపాధ్యాయుడు రవీందర్ రూ.రెండు వేల ఆర్థిక సాయం అందించారు. మొత్తం మూడు వేల రూపాలయను ముత్తెన్నకు పోన్‌పే ద్వారా పంపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు మోహన్, విఠల్, లింబాద్రి, గంగా మోహన్, రాజేశ్వర్, రేణుక, లావణ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేస్తున్న విద్యార్థులు

కొనసాగిన 'అభిప్రాయాల సేకరణ'

వినాయక్‌నగర్, జూలై 9: జిల్లా కేంద్రంలో కమాండ్ కంట్రోల్ రూంలో మిస్టిస్టీ ఆఫ్ హోమ్ అఫైర్స్ ఆధ్వర్యంలో నూతన నేర న్యాయ చట్టాల అమలు తీరుపై అభిప్రాయాల సేకరణ కార్యక్రమం మంగళవారం కూడా కొనసాగింది. సీడీటీఐ హైదరాబాద్ డైరెక్టర్, డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ రాజశేఖర్, నిజామాబాద్ సీపీ కల్మేశ్వర్‌తో కలిసి అభిప్రాయాలను సేకరించారు. నూతన నేర న్యాయ చట్టాల అమలు తీరుపై చర్చించారు. కొత్త నేర న్యాయ చట్టాల అమలులో ఎదుర్కొంటున్న సమస్యలపై సిబ్బందికి ఉన్న సందేహాలను నివృత్తి చేశారు.

20న బోధన్ ఊర పండుగ

బోధన్, జూలై 9: పట్టణంలో ఈ నెల 20న ఊర పండుగను నిర్వహించాలని బోధన్ గ్రామాభివృద్ధి కమిటీ ప్రతినిధులు, ఐదు తర్పాల కులసంఘాల ప్రతినిధులు నిర్ణయించారు. మంగళవారం పట్టణంలోని నడిఊరు హనుమాన్ మందిర వద్ద సమావేశమయ్యారు. ఈ నెల 12న శుక్రవారం ముడుపులను కట్టాలని నిర్ణయించారు. బోధన్ గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్షుడు సింగం బాగారెడ్డి, ప్రధాన కార్యదర్శి జెల్ల సూర్యప్రకాశ్‌రెడ్డి, కోశాధికారి కొండ్ర వెంకటి, ఉపాధ్యక్షులు గుమ్ముల అశోక్‌రెడ్డి, రుద్ర సత్యనారాయణ, బీర్కూర్ బుజ్జి, మాసూల్ శ్రీనివాస్, కమిటీ సభ్యులు, కులసంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

మిషన్ భగీరథ నీటి పరిశీలన

రెంజల్‌లో నీటి నమునాను పరిశీలిస్తున్న కేంద్ర బృందం

రెంజల్/కోటగిరి, జూలై 9: రెంజల్ మండల కేంద్రంలోని శివాలయం ప్రాంతంలో మంగళవారం కేంద్ర బృందం క్షేత్ర స్థాయిలో సందర్శించినట్లు ఎంపీడీవో శ్రీనివాస్ తెలిపారు. మిషన్ భగీరథ పథకం అమలు తీరును పరిశీలించేందుకు జల్ జీవన్ మిషన్ పథకంలో భాగంగా కేంద్ర బృందం నీటి నమునాను పరిశీలించినట్లు తెలిపారు. వారి వెంట ఆర్‌డబ్ల్యూఎస్ డీఈఈ మున్నినాయక్, ఏఈఈ గబ్బర్‌సింగ్, చంద్రకాంత్, ల్యాబ్ ఇన్‌చార్జి లక్ష్మీనారాయణ, అంగన్‌వాడీ టీచర్ రజిత తదితరులు ఉన్నారు. కోటగిరి మండలంలోని యాద్గార్‌పూర్ గ్రామంలో మిషన్ భగీరథ నీటి సరఫరా, నీటి నాణ్యతపైన కేంద్ర బృందం సభ్యుడు వెంకటేశ్ ఆధ్వర్యంలో సర్వే నిర్వహించారు. ఇంటింటికీ తిరిగి మిషన్ భగీరథ నీరు సరఫరా అవుతుందా..? అని లబ్ధిదారులను వారు అడిగి తెలుసుకున్నారు. మిషన్ భగీరథ నీటి నాణ్యతను పరిశీలించారు. తాగునీటి ట్యాంకులను శుభ్రంగా ఉంచాలని జీపీ సిబ్బందికి సూచించారు. బృందం వెంట ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ ధన్‌రాజ్, మిషన్ గ్రీడ్ ఏఈ నరేందర్, పంచాయతీ కార్యదర్శి సునంద, జాకీర్, మగ్దం ఉన్నారు.

రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి

మోర్తాడ్, జూలై9: మండల కేంద్రం శివారులో మంగళవారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో కమ్మర్‌పల్లి మండలం బషీరాబాద్ గ్రామానికి చెందిన ఆకుల లావణ్య(40) మృతి చెందింది. ఎస్సై అనిల్‌రెడ్డి కథనం ప్రకారం.. ఆకుల లావణ్య, ఆమె భర్త లింగన్న ఆర్మూర్ నుంచి బషీరాబాద్‌కు బైక్‌పై వస్తున్నారు. మోర్తాడ్ శివారులో ఆగి ఉన్న ట్రాక్టర్ ట్రాలీ పక్కనుంచి వ్యక్తి రావడంతో అతడిని ఢీకొని బైక్ అదుపుతప్పి పడిపోయింది. తీవ్ర గాయాలపాలైన లావణ్యను 108లో ఆర్మూర్‌కు తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందింది. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై చెప్పారు.

'స్మార్ట్‌ఫోన్ బుక్ చేస్తే బెల్టు వచ్చింది'

నవీపేట, జూలై 9: రోజు రోజుకూ ఆన్‌లైన్ మోసాలు పెరిగిపోతున్నాయి. నవీపేట మండలం శివతండాకు చెందిన మెగా వత్ జీవన్‌కు 15 రోజుల క్రితం ఒకరు ఫోన్ చేసి రూ.25 వేల స్మార్ట్ ఫోన్‌ను ఆఫర్‌లో రూ.5 వేలకే ఇస్తామనే చెప్పారు. దీంతో బాధితుడు ఫోన్ బుక్ చేశాడు. మంగళవారం పోస్టులో జీవన్‌కు పార్సిల్ వచ్చింది. రూ.5 వేలు చెల్లించి పార్సిల్‌ను తీసుకున్నాడు. దానిని తెరిచి చూడగా అందులో ఫోన్‌కు బదులు బెల్టు ఉంది. బాధితుడు మంగళవారం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు.

సంక్షిప్తంగా..

● **ముగిసిన ఎంఈడీ పరీక్షలు :** డిచ్‌పల్లి, జూలై 9: తెలంగాణ వర్సిటీ పరిధిలో ఎంఈడీ మొదటి సెమిస్టర్ పరీక్షలు ముగిశాయి. గిరిరాజ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మంగళవారం జరిగిన పరీక్షకు 35 మంది విద్యార్థులకు 28 మంది హాజరుకాగా.. ఏడుగురు గైర్హాజరయ్యారు. డిగ్రీ వన్‌టైమ్ పరీక్షలు కూడా ప్రశాంతంగా జరిగాయి. రెండు విడుతలుగా మొత్తం నాలుగు పరీక్షా కేంద్రాల్లో జరిగిన ఈ పరీక్షలకు 255 మంది విద్యార్థులకు 245 మంది విద్యార్థులు హాజరయ్యారు.

● **17లోగా పరీక్ష ఫీజు చెల్లించాలి:** డిచ్‌పల్లి, జూలై 9 : టీయూ పరిధిలో 2020-21 విద్యా సంవత్సరం పీజీ ఎంబీఏ, ఎంసీఏ 2వ సెమిస్టర్, ఐఎంబీఏ 8వ సెమిస్టర్ బ్యాక్‌లాగ్ పరీక్షల ఫీజు ఈ నెల 17లోగా చెల్లించాలని పరీక్షల నియంత్రణ అధికారిణి ఆచార్య అరుణ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. వంద రూపాయల అపరాధ రుసుముతో ఈనెల 19 వరకు చెల్లించవచ్చని పేర్కొన్నారు. పూర్తి వివరాలు వర్సిటీ వెబ్‌సైట్‌ను సందర్శించాలని సూచించారు.

● **సామాజిక రచయితల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ప్రేమ్‌లాల్ :** ఖిల్లీవాడి, జూలై 9: తెలంగాణ సామాజిక రచయితల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ప్రేమ్‌లాల్‌ను నియమించినట్లు రాష్ట్ర అధ్యక్షుడు కామిడి సతీశ్‌రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా తనను నియమించిన రాష్ట్ర అధ్యక్షుడు సతీశ్‌రెడ్డికి ప్రేమ్‌లాల్ కృతజ్ఞతలు తెలిపారు.

● **నేడు డిచ్‌పల్లిలో జగన్నాథ రథయాత్ర :** డిచ్‌పల్లి, జూలై 9: డిచ్‌పల్లి మండల కేంద్రంలోని శ్రీ కాశీవిశ్వనాథాలయం వద్ద ఇస్కాన్ ఆధ్వర్యంలో బుధవారం శ్రీజగన్నాథ రథయాత్ర నిర్వహించనున్నట్లు జిల్లా అధ్యక్షుడు సిద్ధ బలరాం దాస్ తెలిపారు. మంగళవారం ఆయన డిచ్‌పల్లిలో మాట్లాడుతూ ఉదయం 10 గంటలకు రథయాత్ర ప్రారంభమై ప్రధాన రహదారి మీదుగా కొనసాగుతుందని తెలిపారు.

● **రైతువేదికలో 'రైతు నేస్తం':** డిచ్‌పల్లి, జూలై 9 : మండలంలోని మెంట్రాజ్‌పల్లి రైతువేదికలో రైతునేస్తం కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వ్యవసాయ యూనివర్సిటీ శాస్త్రవేత్తలు వరిలో స్వల్పకాలిక రకాలు, కలుపు నివారణకు తీసుకోవాల్సిన యాజమాన్య పద్ధతులను వివరించారు. రూరల్ ఏడీఏ ప్రదీప్‌కుమార్, ఏడీఏ ఎఫ్‌టీసీ దైవగ్లోరి, మండల వ్యవసాయాధికారి శ్రీరాంబాబు, హెచ్‌వో సంధ్యారాణి, మెంట్రాజ్‌పల్లి క్లస్టర్ ఏఈవో వంశీకృష్ణ, రైతులు పాల్గొన్నారు.

● **రేపు గురుపూజోత్సవం :** సుభాష్‌నగర్, జూలై 9: జిల్లా కేంద్రంలోని వినాయక్‌నగర్‌లో ఉన్న బస్సాగార్డెన్‌లో ఆర్ఎస్ఎస్ ఇందూరుశాఖ ఆధ్వర్యంలో ఈ నెల 11న సాయంత్రం 7 గంటలకు గురుపూజోత్సవం నిర